# ఆషాఢంలో ఓ ఆమని!

ఓ చల్లని సాయంకాలంలో...

చల్ల గాలితో పాటు సన్నని వాన దానికి తోడు...

అప్పుడే ఆఫీసునుండి వచ్చిన మనోహర్ మగత నిద్రతో, ఊహా లోకంలో వున్న మన్మధరాజ్యం చేరుకున్నాడు.

ఇంతలో! (ఓ కలలో)

టక్...టక్...మని

తలుపులు చప్పుడుకు...

మనోహర్ విని, తలుపు తీయగా...

ఓ అందాల అపురూప లావణ్యరాశి, బహుదూరపు బాటసారివోలె, ఈతని సహాయంకోసం నిరీక్షించే, ఆమె నయనాల చపలాత్వం, రెండు జడలతో, ఆధునిక వస్త్ర ధారణతో, ఇంపయిన వయ్యారాలను ఒలికిస్తూ, రవివర్మకు అందని రూపంతో అలరారుతు, మృధుమధురమైన వసంత కోకిలా కంఠం నుంచి...

ఈ ప్రక్కన వాటాలో వున్న వాళ్ళు లేరాండి?

నిన్ననే తిరుపతి వెళ్ళారండి!

కొంతసేపు మౌనంతో...

సార్! ఈరాత్రి ఇక్కడ!

మ...ప్లీజ్ సర్!

మేడమ్ మీకు ఏమిటి కావాలి!

ఈ మహానగరంలో నాకు వేరెవ్వరు తెలియదు.

'కాదనకండి!'

మరి కాదనక మనస్కరించలేదు మనోహర్‌కి!

(ఈమెకు నా ఆతిధ్యం...)

* * *

మనోహర్ కుర్చీలో కూర్చుండబెట్టి, ఆమె అందాన్ని చూస్తూ అతిధి మర్యాదలు చేయడంలో నిమగ్నమైనాడు.

తన బెడ్‌పై నిద్రించమని, వద్దన్న వినకుండ, దిండుతో బయటికి నడిచేడు.

ఆమె నయనాలు, అధరాలు, శరీరపు ఒంపు, సొంపులతోవున్న అవయవాల సౌష్టవము, ఖరీదైన ఆధునిక వస్త్ర ధారణినుండి వెలువడిన ఖరీదైన సెంటు వాసనలు దానికి తోడు మల్లెల గుబాళింపులు...

చల్లగాలికితో పాటు సన్నని వాన.

శరీరాలనుండి ఓ కంపనతో ప్రతికంపన!

శరీరాల వేడెక్కి, గుండెలు బరువైనవి.

ఆమె అందం, ఈతని మగసిరికి నీడకు తోడైంది.

వీరిద్దరికి ప్రకృతి చేస్తున్న సహాయం! ఇక అప్పటికి!

శృతి తప్పక ఏం చేస్తాయి ఈ పాడు శరీరాలు పాపం!

శరీరాలు రెండు కలసి, హృదయవీణలో ఏవో నవ రాగాలు, నవరసాల కలియకతో మధన సామ్రాజ్యంలో...

ఆమె కౌగిలి ఈతనికి విదరాని ఓ స్వర్గం!

మనోహర్...మనోహర్...అని తలుపు చప్పుడు మరల!

ఊహా లోహకంలోంచి, బలవంతంగా వాస్తవ లోకంలోకి వచ్చి—(చూశాడు)

'ఏమిటి ఇంత పరధ్యానం!'

'విరహవేదనా' అంటు ఎదురుగా శంకర్!

మనోహర్ ఇలా తన స్వీయ కథలోకి జారేడు.

28 జూన్ జ్యేష్టమాసంలో పెద్దల సమక్షంలో పంచ భూతాల సాక్షిగా పెళ్ళి జరిగింది.

మూడు రాత్రులు గడచినవి. కానీ పెళ్ళి సరదా తీరనే లేదు.

ఈ అషాఢమాసపు విరహపిలుపుతో, మేఘసందేశంతో నా చెలికి చెప్పాలి!

తన మధన బాధను వ్యక్తం చేసేడు.

మనోహర్! ఏమిటి ఇంత పరధ్యానమా!

ఏమీలేదు మూడు రోజుల జ్ఞాపకాలు నెమరువేసుకుంటున్నాను రా! ఏదైనా సినిమాకు పోదాం అంటాడు శంకర్ (తప్పనిసరియై)

ఇంటవున్న సినిమాలో వున్న తన ఊహా సుందరి నయనాల కాంతులే వెండి తెరపై ప్రజ్వరిల్లుతున్నాయి.

—కె. సూర్యప్రకాశశర్మ

